క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

రామకుప్పం: మండలంలోని కోడిగుండ్లపల్లెకు చెందిన సుశీలమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.50వేల చెక్కును మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం అందజేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, పార్టీ నేత మురుగేష్ పాల్గొన్నారు.

ఎస్ఐ బదిలీ


మోహన్‌కుమార్

పుంగనూరు: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న మోహన్‌కుమార్‌ను బైరెడ్డిపల్లె పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. గురువారం ఆయన బైరెడ్డిపల్లెలో బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్లుగా మోహన్‌కుమార్ ఇక్కడ పనిచేశారు. ఆయనను పట్టణ ప్రముఖులు, పోలీసులు సన్మానించి వీడ్కోలు పలికారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పలమనేరు: పట్టణంలోని ఏడు వలంటీర్ పోస్టులకు ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈనెల 9వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. టెన్త్ పాసై, ఈనెల 1 నాటికి 18 నుంచి 35 ఏళ్లలోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

నాడు–నేడు పనుల పరిశీలన

సదుం: స్థానిక జెడ్పీ హైస్కూల్లో నాడు–నేడు పథకం కింద చేస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను సమగ్రశిక్ష ప్రాజెక్ట్ అడిషనల్ కో–ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి గురువారం పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్, కాంట్రాక్టరు మనోహర్‌రెడ్డికి సూచించారు. నిర్మాణ పనులు, ప్రహరీపై ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో ఏఎల్ఎస్ కో–ఆర్డినేటర్ అజయ్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ దామోదర, హెచ్ఎం జయకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం ‘ఆరోగ్య సురక్ష’

- ఎమ్మెల్సీ భరత్


రోగులకు ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు

శాంతిపురం: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, వైద్యం అందించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. గురువారం అబకలదొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. వైద్య సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటా ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అవసరమైన వారికి ఇలాంటి శిబిరాలలో వైద్యులతో సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దీనికి శ్రీకారం చుట్టిందని, దీనికి ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. అలాగే నాడు–నేడుతో ప్రభుత్వ ఆస్పత్రులలో వసతులు మెరుగు పరచడంతో పాటు 104 సేవలను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేసిందన్నారు. తమ ప్రభుత్వ పరంగా మేలు పొంది ఉంటేనే మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని ధైర్యంగా ప్రజలను కోరిన సీఎం చరిత్రలో ఎవరూ లేరన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యత ఇస్తూ, వివిధ పథకాలతో ప్రతి కుటుంబానికి నాలుగున్నరేళ్ల కాలంలో లక్షలాది రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారన్నారు. ప్రజల గుండెల్లో చెక్కుచెదరని స్థానం సంపాదించుకున్న జగన్‌ను ఎదుర్కోలేక, విపక్షాలు కూటములు కడుతూ, కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. అధికారంలో ఉన్నంతకాలం ప్రజాధనాన్ని అడ్డంగా దోచుకున్న చంద్రబాబు పక్కా ఆధారాలతో జైలుకు పోతే రాజకీయ కక్ష పేరుతో ఎల్లో బ్యాచ్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. శిబిరంలో 322 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, సర్పంచులు చంగమరాజు, చిన్నప్ప, మురుగేష్, వీరప్ప, పద్మనాభం, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

325మందికి వైద్య పరీక్షలు


ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు


గుడుపల్లె : సోడిగానిపల్లెలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

గుడుపల్లె: మండలంలోని సోడిగానిపల్లెలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 325మంది రోగులను గుడుపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారులు యశ్వంత్‌రెడ్డి, డిల్‌ఫిన్ పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మొత్తంగా 12 గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచ్ సుశీల, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ రామక్రిష్ణ, నాయకులు గోవిందన్, నారాయణ స్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఐలో వసతుల కల్పనకు చర్యలు


ఎమ్మెల్సీ భరత్‌కు ఐటీఐ అవసరాలను నివేదిస్తున్న ప్రిన్సిపల్ నగేష్

శాంతిపురం: మండలంలోని అబకలదొడ్డి వద్ద ప్రభుత్వ ఐటీఐలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ భరత్ చెప్పారు. గురువారం ఐటీఐని సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. తరగతుల్లో విద్యాబోధన ఎలా ఉంది? సదుపాయాలు ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తగినన్ని డెస్కులు లేవని, మరుగుదొడ్ల వసతి కల్పించాలని ప్రిన్సిపల్ నగేష్ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. మరుగుదొడ్ల నిర్మాణం, డెస్కులకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలను వెంటనే తనకు పంపాలని పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యంను ఆదేశించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

కుప్పం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని వడ్డిపల్లెలో గురువారం ఈశ్వరమ్మ (52) అనారోగ్యంతో మృతి చెందింది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ మృతురాలి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ద్వారా అందజేశారు. కుటుంబాన్ని ఆదుకుంటామని సుధీర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజు పాల్గొన్నారు.


ఆర్థికసాయం జేస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

అత్తికుప్పంలో..

రామకుప్పం: మండలంలోని అత్తికుప్పంలో గ్రామస్తుడు కేశవరెడ్డి గురువారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక పార్టీ నేతల ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. స్థానిక సర్పంచ్ ఉషారాణి, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చంద్రమోహన్‌రెడ్డి, వై.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు


గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అటవీ అధికారులు

కుప్పం రూరల్: వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కొత్తయిండ్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుప్పం అటవీ అధికారులు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు మార్కొండ నాయుడు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

రూ.3కోట్ల భూ వివాదం.. రాజీతో పరిష్కారం

- ఇరుపక్షాలను అభినందించిన న్యాయమూర్తి
- డబ్బు కంటే మానవ సంబంధాలు మిన్న అని స్పష్టీకరణ


రాజీ అయిన కక్షిదారులు, వారి న్యాయవాదులతో జడ్జి శ్రీనివాసరావు

పలమనేరు: ఓ వ్యాజ్యంలో కక్షిదారులు రాజీ అయితే గెలుపు ఇద్దరికీ చెందుతుందని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. పట్టణానికి సమీపంలో రూ.3కోట్ల విలువజేసే ఓ కమర్షియల్ భూమి విషయంగా రెండు కుటుంబాల మధ్య పదేళ్లుగా కోర్టులో నడుస్తున్న వ్యాజ్యాన్ని గురువారం ఆయన రాజీ చేయించారు. ఆ కుటుంబాలను కలిపారు. జడ్జి మాట్లాడుతూ సంబంధిత కక్షిదారుల సమస్యను పరిష్కరించడం, రాజీ చేయడంలో న్యాయవాదులు కీలక భూమికను పోషిస్తారన్నారు. పంతాలు, పట్టింపులకు పోయి కేసులతో కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా కేసులను రాజీ చేసుకుంటే ఇరుపక్షాలు మనశ్శాంతితో ఉండవచ్చన్నారు. కోర్టులు లోక్ అదాలత్‌తో రాజీమార్గాన్ని సూచిస్తున్నాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డబ్బు కంటే మానవ సంబంధాలు గొప్పవని భావిస్తే కేసులు పెద్దగా కోర్టుల వరకూ రావని అభిప్రాయపడ్డారు. ఈ కేసు రాజీకి కృషిచేసిన ఇరుపక్షాల న్యాయవాదులు లక్ష్మీపతి, రెడ్డెప్పను ఆయన అభినందించారు. అలాగే కక్షిదారులను కూడా అభినందించారు.

బేబీ కిట్ల పంపిణీ


బేబీ కిట్లను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వి.కోట: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం బాలింతలకు బేబీ కిట్లు, పాలు, రొట్టెలను లయన్స్ క్లబ్ సేవా సంస్థ పంపిణీ చేసింది. లయన్స్ క్లబ్ మండల శాఖ అధ్యక్షుడు లోకేష్ మాట్లాడుతూ, మానవ సేవే మాధవసేవ అనే లక్ష్యంతో తాము ప్రతి నెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రస్తుతం కిట్ల పంపిణీ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి రఘు, శబరీష్, సభ్యులు మురుగేష్, వినయ్‌రెడ్డి, రమేష్‌బాబు, దిలీప్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చెక్‌పోస్టు సిబ్బందికి యూనిఫాం..

పలమనేరు: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెందిన చెక్‌పోస్టుల్లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బందికి మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి గురువారం యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సంజీవకుమార్, వీ.కోట సిబ్బంది శంకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ


మొక్కను నాటుతున్న విద్యార్థిని సరిత, ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు

సోమల: మానవాళి మనుగడ పర్యావరణ పరిరక్షణపై ఆధారపడి ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు కృషి చేయాలనిస్థానిక ఎస్‌కేపీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు అన్నారు. గురువారం కళాశాలలో ప్రాంగణంలో ‘జగనన్న పచ్చతోరణం’ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తమ జన్మదినం రోజున మొక్కలు నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజారెడ్డికి నివాళి


రాజారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

సోమల: మండలంలోని కామిరెడ్డిగారిపల్లె మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ఎల్‌కేటీ రాజారెడ్డి మృతదేహానికి గురువారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజారెడ్డి స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మరణించడం విదితమే. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, రఘునాథరెడ్డి, చింతల రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ సద్వినియోగం చేసుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఆర్పీ రాజు

చౌడేపల్లె: వలసలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ జెఎస్ రాజు కోరారు. గురువారం మండల కేంద్రంతోపాటు కాగతి, ఏ.కొత్తకోట, పరికిదొన, పెద్ద యల్లకుంట్ల, పుదిపట్ల, కొండయ్యగారిపల్లె తదితర గ్రామపంచాయతీలలో సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. వారం పాటు డీఆర్పీలు గ్రామాల్లో పనులను రికార్డుల ఆధారంగా పరిశీలించి గుర్తించిన అంశాలను గ్రామసభలో వెల్లడించారు. జాబ్ కార్డు కలిగిన కుటుంబం వంద రోజులపాటు ఉపాధి పనులకు వెళ్లాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

పలమనేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం నిర్వహించింది. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయశేఖరం మాట్లాడుతూ, గురువులెప్పుడూ విద్యార్థుల ఉజ్వల భవితకు కృషి చేస్తుంటారన్నారు. ఆంగ్ల విభాగాధిపతి సురేష్ కుమార్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి


తహసీల్దార్ కార్యాలయంలో జేసీ శ్రీనివాసులు

రొంపిచెర్ల: మండలంలోని జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జేసీ శ్రీనివాసులు తెలిపారు. గురువారం రొంపిచెర్ల పంచాయతీ జగనన్న లే అవుట్‌లో వివాదంలో ఉన్న భూ సమస్యపై బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న లే అవుట్లలో పనులను వంద శాతం పూర్తి చేయాలన్నారు. స్థలం పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలన్నారు. ఇళ్ల నిర్మించుకోకుంటే రద్దు చేసి ఇతరులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. వివాదంలో ఉన్న భూ సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ అమరనాథ్, సర్పంచ్ ఇబ్రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్ పోస్టులతో అగౌరవ పరిస్తే జైలుకే!

పలమనేరు: ఫేస్‌బుక్‌లో ఫేక్ ఖాతాలను తెరిచి రాజకీయ నాయకులు, స్త్రీలను అగౌరవపరుస్తూ పోస్టులు చేసినా, మెసేజ్‌లు పెట్టినా వారిపై చర్యలు తప్పవని, అలాంటి వారిపై సెక్షన్ 153–ఏ, 67–ఏ ఐటీ చట్టం కింద జైలుకు పంపిస్తామని పలమనేరు సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. ఇటీవల కొందరిపై తప్పుడు పోస్టులు పెట్టారనే ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

పులిచెర్ల(కల్లూరు): అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేసే పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ తెలిపారు. పాళెం, దేవళంపేట పంచాయతీల్లో గురువారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’తో ఆరోగ్య సంరక్షణ


చౌడేపల్లె : బత్తలాపురంలో కళ్లద్దాల పంపిణీ


సోమల: పాదలగుంటపల్లెలో వృద్ధురాలికి కళ్లద్దాలు పంపిణీ


పులిచెర్ల : మాట్లాడుతున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

పుంగనూరు నియోజకవర్గం

4 శిబిరాల్లో 1,274మందికి వైద్య పరీక్షలు

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. గురువారం సింగిరిగుంటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా, ప్రత్యేక వైద్యులు సరోజిని, నీరజ, తేజ, కిరణ్మయి, సృజన మొత్తం 275 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటుతో 150మంది బాధపడుతున్నట్టు గుర్తించారు. అలాగే కంటి జబ్బులు, మహిళల రుతుస్రావ సమస్యలు కలిగిన 13 మందిని గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం వారిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎంపీపీ మాట్లాడుతూ, ఇప్పటి వరకు నాలుగు శిబిరాలు ఏర్పాటు చేసి 1,274 మందికి వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. వ్యాధిని బట్టి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, పార్టీ నాయకులు జయరామిరెడ్డి, మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆనంద, అధికారులు పాల్గొన్నారు.

బత్తలాపురంలో 304 మందికి..

చౌడేపల్లె: మండలంలోని గడ్డంవారిపల్లె పంచాయతీ బత్తలాపురంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 304 మందికి వైద్య పరీక్షలు చేశారు. కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న వారికి కళ్లద్దాలు, రోగులకు మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాళ్లను ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు పరిశీలించారు.వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సర్పంచ్ భాగ్యవతి, ఎంపీటీసీ శ్రీరాములు, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్, సచివాలయ కన్వీనర్లు రెడ్డె ప్పరెడ్డి, సుబ్బారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ పెద్దన్న, ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ మాధవరాజు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, సులోచన పాల్గొన్నారు.

పాదలగుంటపల్లెలో 345మందికి..

సోమల: మండలంలోని పాదలగుంటపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు శివప్రతాప్, విజయలక్ష్మి, సదుం పీహెచ్‌సీ డాక్టర్ కలిసి మొత్తం 345మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వృద్ధులకు కళ్లద్దాలను అందజేశారు. అలాగే 15మందిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్టు చెప్పారు. తొలుత శిబిరాన్ని ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాజ మోహన్, నాగేశ్వరావు ప్రారంభించి మాట్లాడారు. ఎంఈఓ శివరత్నమ్మ, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, ఆర్ఐ సుబుక్తుల్లా, పంచాయతీ కార్యదర్శి జైశంకర్, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, సచివాలయ కన్వీనర్ సిద్దయ్య, మాజీ సర్పంచులు వాసుదేవయ్య, సుజాత, మాజీ ఎంపీటీసీ రంగనాయకులు పాల్గొన్నారు.

దేవళంపేట పంచాయతీలో 145మందికి..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని దేవళంపేట పంచాయతీలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్ జానకీరావు, డాక్టర్ షమీమ్ 145 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ ప్రారంభించి మాటమాట్లాడారు. సర్పంచ్ ఉషారాణి, ఎంపీటీసీ మంజుల, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుందర రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సి.నాదముని రెడ్డి, ముర్వత్ బాషా, నాగరాజప్రసాద్, అమరనాథరెడ్డి, నరసింహులు తదితరులుపాల్గొన్నారు.

చిచ్చిలివారిపల్లెలో 353 మందికి..

రొంపిచెర్ల: మండలంలోని చిచ్చిలివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 353మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసినట్లు రొంపిచెర్ల పీహెచ్‌సీ డాక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. అలాగే కంటి చూపు తక్కువగా ఉన్న వృద్ధులకు కళ్లద్దాలు ఇచ్చామని, మెరుగైన వైద్యం కోసం 45 మంది రోగులను పెద్దాస్పత్రులకు రెఫర్ చేసినట్టు చెప్పారు. శిబిరంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, డాక్టర్లు ఎల్లయ్య, రిజ్వాన్, హరిప్రియ, ఎంపీడీఓ రాజేంద్ర, ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, సర్పంచ్ అరుణమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ భారతి, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మదనమోహన్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, నాయకులు బాలాజి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఊటుపల్లెలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

సదుం: మండలంలోని ఊటుపల్లె సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

పలమనేరు నియోజకవర్గం

206మందికి వైద్య పరీక్షలు

పలమనేరు: మండలంలోని కరిడిమొడుగులో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 206మంది రోగులను పరీక్షించారు. వీరిలో మెరుగైన వైద్యం కోసం 20 మందిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్లు మండల వైద్యాధికారి అనోహి తెలిపారు. అలాగే 55మందికి కంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేసినట్టు చెప్పారు. శిబిరంలో వైద్యులు అనూష, భాగ్యలక్ష్మి, నిరంజన్, సిబ్బంది వైద్యసేవలు అందించారు. తొలుత శిబిరంలో పార్టీ మండల కన్వీనర్ బాలాజీనాయుడు మాట్లాడారు. ఎంపీడీఓ విద్యాసాగర్, సర్పంచ్ హంసవేణి, పార్టీ మండల కన్వీనర్ బాలాజీనాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, ఎంపీటీసీ వినాయకం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

11మందిని ఆరోగ్యశ్రీకి రెఫర్

గంగవరం: మండలంలోని దండపల్లె జెడ్పీ హైస్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం 356 ఓపీలు నమోదయ్యాయి. వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 11మందిని అనారోగ్య సమస్యల తీవ్రత దృష్ట్యా ఆరోగ్యశ్రీకి వైద్యులు రెఫర్ చేశారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్టు వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బీరుగౌడు, ఎంపీటీసీ జయచంద్ర, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

330మందికి వైద్య పరీక్షలు

పెద్దపంజాణి: రాయలపేట జెడ్పీ హైస్కూలులో గురువారం సర్పంచ్ అరుణ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. 330మందికి వైద్యాధికారులు కె. ప్రదీప్, టీకె. పల్లవి, టి.మురళి, ఎం. నందిని, మౌనిక, వైద్యపరీక్షలు మందులు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. వైస్ ఎంపీపీ అంజమ్మ, జెడ్పీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సింగిల్ విండో చైర్మెన్ ఓబుల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఈఓపీఆర్ఆర్డీ శారదాదేవి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, జిల్లా కార్యదర్శి మాకయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు మునిరాజ, గుర్నాధ రెడ్డి, హేమచంద్ర, ఇమాంవల్లి, మునిఆచారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గొల్లచీమనపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని గొల్లచీమనపల్లెలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు అరుణ్‌కుమార్, షాలిని, పద్మావతి, చాందిని, శ్రీకర్‌రెడ్డి రోగులను పరీక్షించి మందులు అందజేశారు. శిబిరాన్ని ఎంపీపీ మొగశాల రెడ్డెప్ప ప్రారంభించారు. ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి, సర్పంచ్ ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ అభినవ్, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.




పలమనేరు : రోగులకు కంటి వైద్య పరీక్షలు, పెద్దపంజాణి : రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రదీప్


బైరెడ్డిపల్లె : గొల్లచీమనపల్లెలో..


రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో..